

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మిడ్జిల్ : వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రాలు నిర్వహిస్తున్న వివోఏల 13వ రోజు సమ్మెకు ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు. ఐడి కార్డులు ఇచ్చి, లైవ్ మీటింగ్‌లు రద్దు చేయాలన్నారు. అర్హులైన వీవోఏ లను సీసీలుగా గుర్తించాలని తెలిపారు. గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వివో ఏళ్లకు వ్యక్తిగత ఖాతాలో జీతం ఇవ్వాలన్నారు. వివోఏలకు న్యాయమైన కోరికలు అమలు చేయాలన్నారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్న సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అంతకుముందుకు సమ్మెలో ఆకులు తింటూ నిసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా అంగన్వాడి టీచర్లు మదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్, అంగన్వాడి టీచర్ల సంఘం మండల అధ్యక్షురాలు మైమోద, వివోఏలు శివలీల భాగ్య, రూప, సఫియా బేగం, అంజమ్మ ,మంజుల, గీత, దేవమణి ,వెంకటయ్య ,తదితర వివోఏలు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ ఫూల్‌లో పడి బాలుడి మృతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కమలానగర్ కాలనీలో నూతనంగా తయారైనటువంటి స్విమ్మింగ్ పూల్‌లో బాలుడు పడి మృతి చెందిన సంఘటన జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం స్నేహితులు స్విమ్మింగ్ పూల్ కు వెళుతుంటే ఈత రానటువంటి సల్మాన్ (16) కూడా వారితో కలిసి వెళ్లాడని ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలుడిని స్విమ్మింగ్ పూల్ సిబ్బంది ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు సల్మాన్ తండ్రి కాసిం ,తల్లి రిజ్వాన్ బేగం వీరు ,డబల్ బెడ్ రూమ్ దగ్గర నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు

మిషన్ భగీరథ నీటిపై అలసత్వం ?

- మిషన్‌భగీరథ ప్యూరిపై అలసత్వం ?
- పాలమూరు జిల్లాకు దాహర్తిని తీరుస్తున్న మిషన్‌బగీరథ
- శుద్ధమైన నీటిపైనే తీరని అనుమానాలు
- చర్మవ్యాదులు వస్తున్నాయంటున్న బాదితులు
- మరింత ప్యూరిపై చేస్తే ప్రయోజనం అంటున్న నిపుణులు



ఇంటింటికి తాగు నీటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా నదులు, చెరువుల నీటిని సేకరించి శుద్ధిచేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గౌరీదేవిపల్లి కొల్లాపూర్ నియోజక వర్గం ఎల్లూరు గ్రామం గ్రామ సమీపంలో మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌లో 3దశల్లో నీటిని శుద్ధిచేసి సమీప గ్రామాలకు తాగు నీరు సరఫరా చేస్తున్నారు.అయితే నీటిని ప్యూరిపై చేయడంలో అలసత్వం వల్ల చర్మంపై నీటి ప్రభావం పడుతోందని పలు ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ప్రజలంతా ఆర్‌ఓ ప్లాంట్ల ద్వారా ఫిల్టర్ చేసిన నీటిని కొనుగోలు చేస్తున్న సందర్భంలో ప్రభుత్వం స్వచ్ఛమైన నీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టింది. ఆర్‌ఓ ప్లాంట్ల ద్వారా కొనుగోలు చేసిన నీటిలో లేనటువంటి మినరల్స్, పోషక విలువలు అందేలా మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని చెప్పారు.. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గౌరీదేవిపల్లి కొల్లాపూర్ నియోజక వర్గం ఎల్లూరు గ్రామం దగ్గర ఏర్పాటు చేసి ప్లాంట్ ద్వారా నాగర్‌కర్నూల్, వనపర్తి మహబూబ్‌నగర్ నారాయణపేట నియోజకవర్గాలోని సుమారు 1000 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి స్థానికంగా ఉండే ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ల ద్వారా ఇంటింటికి నీటిని సరఫరా చేస్తున్నారు.ఇంత వరకు బాగానే ఉంది. పైపుల్ ద్వారా వచ్చే నీరు పలు చోట్ల లీకేజీలతో మురుగు చేసి తాగునీరు కలుషితంగా మారుతుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన నగరాలలో భూగర్భ డ్రైనేజీల దగ్గర కలుషితం అధికంగా అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

3 దశల్లో నీటిని శుద్ధిచేస్తున్న అధికారులు..

ఈ ప్లాంట్‌లో 3 దశల్లో నీటిని శుద్ధిచేస్తారు . కెఎల్‌ఐ ప్రాజెక్ట్‌లోని అంతర్భగమైన ఎల్లూరు రిజర్వాయర్ నుంచి నదీ నీటిని సేకరిస్తారు. ఈ నీటిని శుద్ధిచేసేందుకు మొదటగా గాలిలోకి నీటిని విడుదల చేసి ఆక్సిజన్ కలిసేలా ఆక్సినేషన్ చర్యలు చేపడుతారు. ఇందుకోసం ప్రత్యేకంగా వత్తాకార నిర్మాణం చేపట్టి నీరు గాలిలోకి వెళ్లేలా అధిక పీడనంతో విడుదల చేస్తారు. ఆ తరువాత నీటికి ప్రీక్లోరినేషన్ చేపడుతారు. ఈ ప్రక్రిలోని నీటిలోని ఆల్గే నాచు పేరు కోకుండా ఫెర్రిక్ ఆలమ్ లవణాలను నీటిలో కలుపుతారు.ఈ లవణాలు నీటిలో కలిసేందుకు ప్రత్యేక మోటర్ ఫ్లాష్ మిక్సర్ ద్వారా నీటిని కలియతిప్పుతారు. నీటిని మొత్తం కలియతిప్పి లవణాలు కలిసేలా చేస్తారు. అక్కడి నుంచి రెండవ దశలో క్లారిఫ్లాక్యూలేటర్‌లోని నీటిని విడుదల చేస్తారు. ఆలమ్ కలిపిన నీటిలో మడ్డి శాతం లేకుండా చేసేందుకు క్లారిఫ్లాక్యూలేటర్ సిస్టంలోని నీటిని పంప్ చేస్తారు. దీని ద్వారా నీటిలోని చిన్న చిన్న కణాలు ఒకే చోట చేరి మొత్తం క్లారిఫ్లాక్యూలేటర్ కింద బాగంలోకి చేరుతుంది.నలకలు లేని శుద్ధమైన నీరు పైకి వస్తుంది. 3వ దశలో ఫిల్టర్ బెడ్‌లోకి శుద్ధి చేసిన నీటిని పంపింగ్ చేస్తారు. వీటిలో ఫిల్టర్ మీడియా గ్రావెల్స్, సాండ్‌తో కూడిన ఫిల్టర్ బెడ్‌లు ఉంటాయి. వీటిలోకి నీటిని పంపించి మరింత శుద్ధిచేస్తారు.ఈ నీటిని పోస్ట్ క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టి సంప్‌లో నీటిని నిల్వ చేస్తారు. శుద్ధిచేసిన నీటిలో ఏ మేరకు మినరల్స్ ఉన్నాయనే అంశాన్ని తేల్చేందుకు ల్యాబ్‌లో పరీక్షలు కూడా నిర్వహిస్తారు. స్వచ్ఛమైన నీరుగా నిర్ధారణ చేసుకున్న తరువాతే ప్రజల అవసరాలకు తగినట్టుగా నీటిని సరఫరా చేస్తారు.

మిషన్ భగీరథ నీటిపై అనుమానాలు

జులై మొదటి వారంలో గద్వాలతో పాటు ఉమ్మడి జిల్లాలో సరఫరా చేసిన మిషన్ భగీరథ నీటిపై ప్రజలు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటిని సరఫరా చేశారని విమర్శలు వస్తున్నాయి. గత సంవత్సరం జూలైలో కలుషితమైన శుద్ధ జలాల వల్ల పైగా అస్వస్థకు గురయ్యారు. గతంలో కోడేరు మండలంలో సైతం ఈ పరిస్థితి నెలకొంది. అస్తవ్యస్తమైన పైపులైన్ సిస్టం వల్ల మురికి నీరు వస్తుంది. మురికి నీరు నివారణ చర్యలు తీసుకోవడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారు. నీళ్ల ఎర్రగా రావడం చేస్తే శర్మ వ్యాధులు సైతం వస్తున్నాయి. ఈ అంశంపై స్పందించిన అధికార యంత్రాంగం విచారణలు చేపట్టి, మిషన్ భగీరథ నీటిలో ఎలాంటి లోపాలు లేవని నిర్ధారణ చేసి ప్రకటించారు. అతిసార వ్యాధి ప్రబలడం ద్వారా చనిపోయారని చెప్పుకొచ్చారు. ఈ అంశంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ నీటిపై అనుమాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నీటిని తాగేందుకు ప్రజలు సుముఖత చూపడం లేదు. డబ్బులు పెట్టి నీళ్లను కొనుగోలు చేస్తున్నారు.

ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహిస్తున్నాం.

మిషన్‌బగీరథ ద్వారా వచ్చే నీరు శుద్ధమైనది. ఎక్కడా లీకేజీలు ఉన్నా వాటిని గుర్తించి వెంటనే రిపేరు చేస్తున్నాం. ప్రారంభంలో వేగంగా పనులు జరుగాలనే తపనతో అక్కడక్కడ మురుగు కాల్వలో పైపులు వేసి వుండవచ్చు. వాటిని తొలగించి ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. సాంకేతిక కారణాలతో నీళ్ల ఆగితే 24 గంటల్లో తిరిగి తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా మిషన్‌బగీరథ నీరు ఆరోగ్యానికి మంచిది.

మహ్మద్ జిలానీ,
మిషన్ భగీరథ ఏఈఈ, నాగర్‌కర్నూల్, జిల్లా

జెఈఈ మెయిన్ ఫలితాలలో వాగ్దేవి హావా



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు నిర్వహించిన జెఈఈ మెయిన్ ఫలితాలలో కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ఫలితాలు సాధించిన కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు.శనివారం127వ ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల కు చెందిన శివప్రసాద్ హాల్ టికెట్ నెంబర్. 230310110090) అనే విద్యార్థి 99 పర్సంటైల్‌తో ఆల్ ఇండియా 127 ర్యాంక్ సాధించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా టాప్ ర్యాంక్ సాధించి అడ్వాన్స్ కు అర్హత సాధించి రాబోయే జేఈఈ అడ్వాన్స్ లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని దేశ నలుమూలలో చాటాలని విద్యార్థికి సూచించారు అలానే కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులు (శివ ప్రసాద్, సింధు రెడ్డి , అఖిల ,అశ్విని, మధుర ,దీపక్ ,కౌశిక, నిఖిల్, సాత్విక్ ,అనిరుద్, క్షితిజ్ పాల్) ఉత్తమ పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, నాగేందర్ ,ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రిషి ప్రభంజనం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రిషి కళాశాల విద్యార్థి ఎస్. బాలవర్ధన్ కు 40వ ర్యాంకు సాధించినట్లు కళాశాల గౌరవ సలహాదారు వెంకటయ్య కరస్పాండెంట్ చంద్రకళ వెంకట్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ తుది ఫలితాల్లో రిషి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్టు కళాశాల గౌరవ సలహాదారు వెంకటయ్య తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం అభినందిస్తూ సన్మానించారు. క్యాటగిరి విభాగంలో ఆలిండియా స్థాయిలో కళాశాల విద్యార్థి బాలవర్ధన్ 40వ ర్యాంకు సాధించడం కళాశాలకు గర్వకరణమని వెంకటయ్య అన్నారు. జే.శ్రీనివాస్ 3314, కె. కౌశిక్ యాదవ్ 3843, ఎస్. వరప్రసాద్ రెడ్డి 2517, జీ. మహేష్ 5922, రాఘవప్రియ 6630, జీ.దినేష్ 6846,యెస్ కృష్ణకౌశిక్ 6915, వి. భవిత 14653, ఎమ్.అభినవ్ 9264 ర్యాంకులు సాధించినట్లు కళాశాల గౌరవాధ్యక్షులు వెంకటయ్య తెలిపారు. రిషి విద్యాసంస్థలు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ జాతీయస్థాయి ర్యాంకులు సాధించే విధంగా కృషిచేస్తుందన్నారు. ప్రతిభావంతులైన సుశిక్షితులైన అధ్యాపక బృందం సమిష్టి కృషి ఫలితంగా విద్యార్థులు జాతీయ స్థాయి ఫలితాల్లో తమ సత్తాను చాటారాని వెంకటయ్య అన్నారు. జాతీయస్థాయి జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు కళాశాలకు చెందిన 33 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు వెంకటయ్య తెలిపారు. రిషి కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన ర్యాలీనీ జయప్రదం చేయాలి

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



నవతెలంగాణ-మిడ్జిల్

నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయడానికి నిరుద్యోగులు ,కాంగ్రెస్ ప్రతి కార్యకర్త ప్రతి గ్రామం నుంచి భారీగా తరలివచ్చి విజయ వంతం చేయాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.శనివారం మండలంలోని వాడియాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆదివారం పాలమూరులో నిర్వహిస్తున్న నిరుద్యోగుల నిరసన ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్, ఊరుకొండ, బాలానగర్,రాజాపూర్, నవాబ్‌పేట్, మండలాల నుంచి భారీగా కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రజా వ్యతిరేక విధానానికి పాల్పడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల సత్య ఏమిటో ప్రభుత్వానికి తెలియడానికి నిరసన ర్యాలీని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. టిఎస్పిఎస్ పేపర్ లీకేజీ చేసి లక్షల మంది నిరుద్యోగులను రోడ్డుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, మాజీ సర్పంచులు వెంకటేష్ గౌడ్, కంచనపల్లి నర్సింలు, రైతు సంఘం మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, మల్లయ్య వెంకటయ్య బీరయ్య విజయ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు సామాజిక న్యాయం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ

నవ తెలంగాణ- మిడ్జిల్

ఎస్సీ వర్గీకరణ సాధిస్తేనే మాదిగ మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం మండలంలోని బోయినపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదిగలను అన్ని పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు తప్ప మాదిగల న్యాయమైన డిమాండ్ వర్గీకరణ మాత్రం ఏ ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో వర్గీకరణ సాధన కోసం యువకులు ముందుండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

మండలంలోని బోయిన్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని మండల ఇంచార్జి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..గ్రామ అధ్యక్షులుగా మొరగల ఆంజనేయులుఉపాధ్యక్షులు-.పరమేష్,పధాన కార్య దర్శిగా. ప్రశాంత్, శివ,కార్యదర్శులు.వంశీ,ప్రశాంత్, రాజు,అంజిసలహా దారులుగా రాములు, చిన్ని కృష్ణ, బంగారు. కార్యవర్గ సభ్యులు- రాజు, ప్రశాంత్, శ్రీకాంత్,శివ,చింటూ,బాలరాజ్,రమేష్, గిరి,ఆంజనేయులు, శివ, అరుణ్, బాలకృష్ణ, రాజు,హరికృష్ణ,శ్రీశైలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఆర్టీసీ స్థలంలో నిర్మాణం వద్దంటూ ఉద్యోగుల ఆందోళన

- ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ అధికారుల మధ్య వాగ్వివాదం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆర్టీసీ స్థలంలో షెడ్ల నిర్మాణం చేపట్టవద్దంటూ శనివారం ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు ఆందోళన చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పండ్ల బండ్ల వెనుకవైపు స్థలంలో షెడ్ల నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, చైర్మన్ కేసీ నర్సింలు ముగ్గు వేస్తుండగా మా స్థలంలో నిర్మాణం వద్దంటూ ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు: అడ్డుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగుల మధ్య వాగివ్వాదం చోటు చేసుకుంది. ఎన్నో ఏళ్ల నుంచి ఈ స్థలం ఆర్టీసీదని, మరి ఇప్పుడు మున్సిపల్ అధికారులు వచ్చి షెడ్ల నిర్మాణానికి ముగ్గువేయడం ఎంతవరకు సమంజసమని వారితో వాగ్వివాదానికి దిగారు. మున్సిపల్ కమిషనర్ గోబ్యాక్ అంటూ ఆర్టీసీ ఉద్యోగులు అందోళన చేపట్టారు. ఎలాంటి సమాచారం లేకుండా ఆర్టీసీ స్థలంలో మున్సిపల్ అధికారులు షెడ్ల నిర్మాణానికి ముగ్గు వేయడం సరికాదని ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. ఆ స్థలం: ముమ్మాటికి ఆర్టీసీ సంస్థదే. ఆ స్థలంలో ఆర్టీసీ సంస్థ ద్వారా షెడ్లు వేసి దుకాణాల ఏర్పాటు కోసం టెండర్లు. పిలుస్తాం. ఆ స్థలానికి మున్సిపలశాఖకు సంబంధం లేదన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ వివరణ కోరగా అది మున్సిపల్ స్థలమేనని తెలిపారు. 100 ఫీట్ల రోడ్డులో 10 ఫీట్లు మున్సిపల్ స్థలమేనని, ఆ స్థలంలో వీధివ్యాపారుల షాపుల కోసం లైనింగ్ చేశామని తెలిపారు. పట్టణాన్ని అభివృద్ధి చేయాలనుకోవడంలో భాగంగా ఈ స్థలంలో వీధి వ్యాపారుల కోసం షాపులు నిర్మాణం చేపట్టడానికి లైనింగ్ వేశాం,ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు వద్దనందుకు ఆపేశామని సమాచారమిచ్చారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు
- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మిడ్జిల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన మిమ్మల్ని ప్రభుత్వం పరిష్కరించి పంచాయతీ కార్యదర్శులు అందర్నీ ప్రభుత్వమే రెగ్యులర్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2 రోజు నిరవధిక సమ్మెకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నది గుంతమ్మ కోరికలు కాదని ,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారమే వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకమని అన్నారు.ఏప్రిల్ 11, 2023 నాటికి 4 సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ముగిసినా కూడా ప్రభుత్వం పంచాయతీ జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, ఈ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్స్‌ను నెర వేర్చాలన్నారు. ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి, సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ను. అమలు పరుచాలని కోరారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ఇమ్రాన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మధు కుమార్, వెంకటేష్, నరేష్ ,లాలు, ప్రీతి, జ్యోతి, భాగ్యలక్ష్మి, శైలజ, శ్రీవాణి హర్షిత్ ,విజయ, వేణమ్మ పంచాయతీ సంఘం మండల అధ్యక్షులు యాదయ్య పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించి వారి కాల పరిమితిని సర్వీస్ కాలంగా పరిగణించాలని కోరుతున్నారు. చనిపోయిన కార్యదర్శుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పద్మశాలిలలో రాజకీయ చైతన్యం రావాలి

అచ్చంపేట రూరల్ : పద్మశాలీలలో రాజకీయ చైతన్యం రావాలని జాతీయ పద్మశాలి యువజనసంఘం మాజీ అధ్యక్షులు ఏలే వెంకట నారాయణ పిలుపునిచ్చారు. శనివారం అచ్చంపేట పట్టణంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల కోసం అధ్యక్షులు రామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా వేగవంతం చేయాలని కోరారు. పద్మశాలీలలో రాజకీయ చైతన్యం రావాలని,



వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో మన ఐకమత్యం చూపించి అన్ని రాజకీయ పార్టీలు మనకు జనాభా ప్రాతిపదికన రాజకీయ సీట్లు కేటాయించాలని తెలిపారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ ఆధ్వర్యంలో ఏలే వెంకట నారాయణను శాలువా, మేమేంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోకల సంతోష్, కంది హరిప్రసాద్, కోడె దిలీప్, కర్నాటి సుధాకర్, కుకుడాల శివ కుమార్, గోపు రాఘవ పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాత కుదేలు

నవతెలంగాణ- హన్వాడ

మండలంలో అర్థ రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికొచ్చిన పంట కళ్ళముందే వర్షానికి వరి పంట రాలి పోవడంతో దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారు. ఆరుగాలం రాత్రనకా పగలనకా కష్టపడి పంట పండిస్తే కోత దశలో వంటలు రాలిపోవడం వల్ల రైతులు తీవ్ర నిరాశకు చెందుతున్నారు. సగానికి పైగా వారి పంట నాశనమైంది మండలంలోని పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్ నాలుగు ఎకరాల భూమిని లీజుకు తీసుకొని వరి పంట సాగు



చేశామని రైతులు తెలిపారు. భూమి యజమానికి పంటకు 20,000 ఇచ్చేందుకు లీజుకు తీసుకున్నాడు. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి వారి పంటను సాగు చేస్తే సగానికి పైగా రాలిపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నాడు. పెట్టుబడి పైసలు ఎట్లా కట్టాలని ఆందోళన గురవుతున్నాడు. ప్రభుత్వం గుర్తించి పంట నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. అలాగే మామిడి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు .వడగండ్ల వాన ఈదురుగాలులతో ఉన్న కాయలు మొత్తం రాలిపోయామని రైతులు తెలిపారు.

ప్రభుత్వం గుర్తించి పరిహారం ఇవ్వాలి

లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టా నాలుగు ఎకరాలు లీజుకు తీసుకున్న పంట రాలిపోవడంతో తీవ్రనాష్టపోతున్నాం. ప్రభుత్వం గుర్తించి నష్టపరిహారం ఇవ్వాలి.

రైతు కుమ్మరి గోపాల్

నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి


నవతెలంగాణ- మహబూబ్ నగర్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారధ్యంలో నేడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తలపెట్టే నిరుద్యోగ నిరసన ర్యాలీకి ఉమ్మడి జిల్లా నుండి నిరుద్యోగులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీఎంఆర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ కూడ వేయలేదని, 2014లో అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం ఒక లక్ష 7వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనిన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సర్వే ప్రకారం ఆ ఖాళీలు ప్రస్తుతం మూడు లక్షల నరకు చేరుకున్నాయని తెలిపారు. 2004 నుండి 2013 వరకు కాంగ్రెస్ పార్టీ హయంలో మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని గుర్తు చేశారు. కేసీఆర్ వేసిన బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం విడుదల చేసిన ఖాళీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నేటికీ భర్త చేయలేదని కేసీఆర్ కుటుంబంలో మాత్రం ఏడుగురికి ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గడిచిన 9 ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు భర్త చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రకటిస్తే దాన్ని కూడా కేసీఆర్ 3016 లు ఇస్తానని మాయమాటలు చెప్పి ఇప్పటివరకు ఒక్క నిరుద్యోగికి కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ వి అన్ని బుడబుక్కల మాటలని ఇక రాష్ట్రంలో నిరుద్యోగులు కేసీఆర్ మాటలు వినే ఆలోచనలో లేరని తెలిపారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే , ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న మూడు లక్షల నర ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసు యాదవ్, పాలమూరు నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, వనపర్తి నారాయణపేట గద్వాల జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

నల్లమల వాసికి అరుదైన పురస్కారం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నల్లమల వాసి, తెలంగాణ రాష్ట్రం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకనమోనికాశన్న యాదవ్‌కు భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరి ంచుకొని దిశా గ్రామీణ అభివృద్ధి సేవాసంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి స్ఫూర్తి పురస్కారం 2023 ఇవ్వడం జరిగింది. అవార్డు అందుకున్న కాశన్న యాదవ్ ను అన్ని రంగాల, రాజకీయ పార్టీ ప్రతినిధులు, యువజన సంఘాల ప్రముఖులు, అభినందనలతో ముంచెత్తారు.



ఎల్‌ఓసీ అందజేత

నవ తెలంగాణ- వనపర్తి

ఖిల్లా ఘణపురం మండలం కమాలుద్దీన్పూర్ అంతాయపల్లి గ్రామానికి చెందిన రామ్ రెడ్డి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చేశారు. ఎల్‌ఓసీని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. అలాగే మరో ప్రమాదంలో గాయపడి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ పేట మండలం చాకల్ పల్లి వాసి వజ్రారెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు.

ప్రతి సోమవారం ప్రజావాణి : తహసీల్దార్

నవ తెలంగాణ- ఆత్మకూరు



జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మండలంలోని ఏ శాఖ పరమైన సమస్యలు ఉన్న మే 1వ తేదీ నుండి ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణికి వెళ్లే అవసరం లేకుండా మండల పరిధి.లోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు ఉంటారని పెర్కొన్నారు. అవకాశాన్ని పట్టణ,మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతుల భూ సమస్యలకు పరిష్కారం కోసం కృషి

• కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్

నవతెలంగాణ- వీపనగండ్ల

రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసం చేయడం జరుగుతుందని,సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ ఆకస్మిక న తనిఖీ చేసి కార్యాలయంలో రికార్డులను పరిశీలించి పెండింగ్ సమస్యలపై ఆరా తీశారు. వీపనగండ్ల గ్రామ శివారులో భీమ కాలువలో భూములు కోల్పోయిన రైతు వెంకటరెడ్డి నష్టపరిహారం రాలేదన్నారు. కాలువ తొవ్వి వదిలేశారు, కానీ సాగు నీరు రావడంలేదని పరిహారం అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం రోజు భూసేకరణ అధికారులతో సమావేశం ఉంటుందని సమావేశంలో చర్చించి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తన నెంబర్ తీసుకొని పరిష్కరించకుంటే ఫోన్ చేయాలని రైతుకు సూచించారు. వెలగొండ గ్రామానికి చెందిన ఓ మహిళ రైతు తమ భూమిని వారసత్వంగా వచ్చే



భూమి ఇతరులు పట్టా చేసుకోవడం జరిగిందని పట్టా మార్పిడి చేయాలని మహిళా రైతు తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందిస్తూ దరఖాస్తు ఫిర్యాదు సంఖ్య చెబుతే సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది ధరణిలో భూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా గురుకుల పాఠశాల కొత్తకోట నుంచి వీపనగండ్లకు తరలించాలన్నారు.సింగోటం గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ లో భూములు కోల్పోతున్న రైతులకు సరైన పరిహారం అందరం లేదని భూ సర్వే పెట్టకుండా అడ్డు తలుగుతున్నారని సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ పాండు నాయక్. డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్ ఆర్ ఐ మూర్తి జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండల పరిధిలోని తూముకుంట వాగు బ్రిడ్జి నిర్మాణానికి. జాలు బావి తండా. బీటీ రోడ్డు. సంగి నేనిపల్లి నుంచి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని పనులకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ తోపాటు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు సందర్భంగా మాట్లాడుతూ పనులు గడువులోగా నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. తుంకుంట గ్రామంలో పాలకేంద్రం. నిరూపంగా మారిందని దాన్ని వినియోగంలోకి తీసుకురావాలని. గ్రామస్తులు కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, ఎంపీపీ కమలేశ్వరరావు, ఎంపీపీ కమలేశ్వర రావు ,తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్. మండల రైతు బంధు అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి ,రాము సర్పంచులు విజయ్ కుమార్ ,రఘునాథ్ రెడ్డి, మానస బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయానికి దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి : జిల్లాలో ప్రభుత్వ అనుమతితో కొనసాగుతున్న సంస్థలకు ఆర్థిక సహాయం అందజేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు ఇతర సహాయక ఆశ్రమాలు నిర్వహించే సంస్థలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ నిధుల నుండి ఆర్థిక సహాయము చేయనున్నట్లు తెలిపారు. అర్హులైనవారు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయ అధికారులను సంప్రదిం చాలని సూచించారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనాలి

వనపర్తి రూరల్ : గత రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్దయినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే వాటిని కొనాలని అదేవిధంగా పంట పొలాల్లో తడిసినటువంటి ధాన్యానికి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి నాగన మోని చెన్న రాములు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో వర్షపు నీరు నిలబడకుండా ఉండేందుకు డ్రైనేజ్ సిస్టం మార్చాలని జిల్లాలో పంటల సాగుబడి దిగుబడి పెరిగిందని ఇప్పుడు ఉన్నటువంటి షెడ్లు సరిపోవని అదనంగా 20 షెడ్లు నిర్మించాలని రైతులకు విశ్రాంతి గదులు నిర్మించాలని ఐదు రూపాయలకే రైతులకు హమాలీలకు భోజన సదుపాయం కల్పించాలని మార్కెట్ యార్డ్ లో నిర్మానిస్తున్న నివాస గృహాలను మధ్యలో కాకుండా పురాహరి గోడ పక్కల నిర్మించాలని వ్యాపారస్తులు రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని అనంతరం సెక్రటరీ లక్ష్మయ్య తో ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గణపురం కృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె మహేష్, గడ్డ మహేష్, మొలగర ,తిరుమలేష్ ,రమేష్ ,గట్టు మన్నెం సుభాష్, చంద్ర గంధం వంశీకృష్ణ,కురుమయ్య, చంద్రశేఖర్, భాస్కర్, సుదర్శన్ శెట్టి, బోయ బండలయ్య తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదులకు ఎమ్మెల్యే భూమి పూజ



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణం లోని జాతరమైదానం దగ్గర గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అదనపు గదులు నిర్మాణం నిమిత్తం శనివారం 95 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ,కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి 12 అంశాలతో మౌలిక వసతులకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ,పట్టణ అధ్యక్షులు జానకి రాములు పంచాయతీరాజ్ ఏఈ ధర్మరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు వివిధ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చైల్డ్ విద్యా దినోత్సవం

ఆత్మకూరు : పట్టణంలో శనివారం రెండవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ఎర్లీ చైల్డ్ విద్యా దినోత్సవం కొనసాగుతోందని ఐసీడీసీ సూపర్వైజర్ శ్రీలత అన్నారు.ఈ సందర్భంగా ఐసీడీసీ సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ. విద్యార్థులకు ప్రాథమిక విద్యలో భాగంగా విద్యార్థులు ఏ విధంగా బోధించాలి అనే విషయాన్ని నాలుగు నెలలకు ఒకసారి పిల్లల పరిస్థితిని తెలుసుంటామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కేంద్రాల టీచర్లు, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి జెండా ఆవిష్కరణ

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో శనివారం ఐదవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ బాషా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ టౌన్ అధ్యక్షుడు రఘునాయుడు, మండల అధ్యక్షులు బాలయ్య, బీసీ సంఘం అధ్యక్షులు లింగస్వామి, యువజన విభాగం నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు ఘన సన్మానం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపోలో పదవి విరమణ పొందిన ముగ్గురిని మున్సిపల్ వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు వివిధ విభాగంలో పని చెసినటువంటి వీరు సంస్థ లాభాల బాటలో ప్రయాణించడానికి ఎంతో శ్రమించారని తెలిపారు. పదవి విరమణ పొందినటువంటి టీఐ కాంతారెడ్డి, కండక్టర్ ఎమ్ ఎమ్ రెడ్డి, హెల్పర్ శ్రీహరిని డిపో మేనేజర్ పరమేశ్వరి వీరికి శాలువా పులు మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్రమౌళి డి ఆర్ గౌడ్ వెంకటేష్ గౌడ్ బీబీ రావు ఆర్టిసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవ తెలంగాణ- వనపర్తి

జిల్లాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమై దాదాపు 20 రోజులు గడుస్తోందని, ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు తలకొండ మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా కురుస్తున్న అకాల వర్షాలకు మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురుస్తుందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో అన్నం పెట్టే రైతు చాలా బాధకు గురవుతున్నాడని, తక్షణమే ఈ ప్రభుత్వం రైతు పంట పొలాల్లో వరి ధాన్యాన్ని ఆరబెట్టారని, ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతుకు న్యాయం చేయాలన్నారు. అన్ని రైస్ మిల్లర్లకు పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని రైతుల తరపున కోరుతున్నామన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం భరించి, బాధ్యత వహించి రైతుకు న్యాయం చేయాలని తలకొండ మహేష్ కోరారు.

కుట్టు మిషన్ల పంపిణీ

నవ తెలంగాణ-ఆత్మకూర్



అమరచింత పట్టణంలో శనివారం 4వ ,5వ వార్డులో మహిళలకు ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 46 మంది మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి మంజూరు అయిన మిషన్లను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .నేటి కంప్యూటర్ల యుగంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావడం సంతోషకరమన్నారు. మహిళలు ఉపాధి పొందడానికి అవకాశం కలదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ రాజ్ కుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, రాజేందర్ సింగ్ ,రఫీ ,బిఆర్ఎస్ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారమివ్వాలి

• తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

నవతెలంగాణ- వనపర్తి

అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం ఇప్పటికి నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఇటీవల తెలంగాణ రైతు సంఘం బృందం పర్యటించిన రైతాంగాన్ని కలిసిందని గుర్తుచేశారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసి



ముద్దయిందన్నారు. అడుగు భాగాన మొలకలు వచ్చాయని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం నేలపాలైందని అన్నారు. జిల్లాలో రైతులకు వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వరి కోసి రోడ్లపై ఆరబెట్టుకున్న వర్షానికి పూర్తిగా తడిసిపోయి ములకలొస్తున్నాయని అన్నారు. కొన్నిచోట్ల కొనుగోలు చేసిన వడ్లను రైస్ మిల్లుకు తరలించ లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ హమాలిలు, ల్యారిలు ఏర్పాటు చేయాలని కోరారు. రైస్ మిల్లర్లు తరుగు లేకుండా చూడాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలు మరింతగా పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి అకాల వర్షాలకు నష్టపరిహారం రైతులకు ఎకరాకు రూ. 10వేలు ఇస్తామని ప్రకటించారని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసింన సర్క్యులర్ ను సవరించి వరి పంట ఎకరానికి రూ. 20,000 పరిహారం అందించాలని, వాణిజ్య పంటలకు 40 వేల రూపాయలు అందించాలని, కౌలు రైతులను కూడా పరిగణలోకి తీసుకొని కోవాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులకు రుణాలు ఇవ్వాలని, ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్, జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు గోపి, మహబూబ్బాషా, జిల్లా సహాయ కార్యదర్శిలు యం కృష్ణయ్య, భాస్కర్, బాలగౌడు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌ను రైతు సంఘం బృందం సందర్శన



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ బృందం వనపర్తి వ్యవసాయ మార్కెట్ లోని వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించింది. కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, రైతు రాష్ట్ర నాయకులు జబ్బర్, జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా నాయకులు భాస్కర్, మహేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆరిన వడ్లను వెంటనే కొనుగోలు చేసి అవకతవకలు జరగకుండా చూడాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోలు చేయకపోతే ఆందోళన పోరాటాలు ఉధృత చేస్తామని వారు హెచ్చరించారు.

మే 1 నుండి వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వేసవి కాల సెలవుల సందర్భంగా జిల్లా బాల బాలికలకు మానసికంగా , శారీరకంగా ద్రుడంగా ఉండాలని క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్టు క్రీడల అధికారి ఎస్ఏరహిమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ప్రత్యేక శ్రద్ధతో బాల బాలికల కొరకు మానసిక ఉల్లాసం కొరకు క్రీడలంతో మంచిదని శారీరకంగా దృఢంగా ఉండాలని ఉద్దేశంతో వనపర్తి జిల్లాకు శిక్షణ శిబిరాలు మంజూరు చేశారని తెలిపారు. మొత్తం 17 శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారని ఇట్టి వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు 14వ సంవత్సరాలలోపు బాల బాలికలు అర్హులని ఈ శిక్షణ శిబిరంలో వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ఫ్రెండ్లీ గేమ్స్ నిర్వహించబడుతాయని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొత్తకోట : వనపర్తి జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన వరికుప్పలను కొనుగోలు కేంద్రాలలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వెంబడే కొనుగోలు చేసి ఉంటే రైతులకు నష్టం జరిగేది కాదని విమర్శించారు. వారం పది రోజులు ఆలస్యం చేయడం వల్ల ఈ వర్షానికి రైతుల వరికుప్పలు తడిసి ముద్దాయినాయని రైతులకు ఎంతో నష్టం జరిగిందని కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అలాగే పక్క రాష్ట్రంలో మాదిరిగా కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ గా ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు మాజీ జెడ్పిటిసి బాలమణిమ్మ, సదిరెడ్డి వెంకటరెడ్డి, భరత్ భూషణ్, ప్రతాప్ రెడ్డి, సాయిరాం, కొండారెడ్డి, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, మన్నెం యాదవ్, కోటేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడి : అకాల వర్షాలకు వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం మణిగిళ్ల గ్రామాన్ని పెద్దమందడి తహసీల్దార్ సంధ్య, ఉప సర్పంచ్ వలుస శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతయ్య, గ్రామ రైతులు ఉదరి రాములు, బాల్ రెడ్డీ రాములు సాగర్ ,కుమ్మరి తిరుపతయ్య, వడ్డె చంద్రయ్య వడ్డే రాజు, ప్రతాప్ రెడ్డి కృష్ణారెడ్డి. ఊదరి నాగరాజ, ఐకెపి ఇంచార్జ్ సువర్ణ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

హలో బహుజన చలో హైదరాబాద్

నవతెలంగాణ పెబ్బేరు

బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ కుమారి మాయావతి మే 7వ తేదీన తెలంగాణకు వస్తున్నా సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు పిలుపు నిచ్చారు.అనంతరం వాల్ పోస్టరును పెబ్బేరు లోని సుభాష్ చౌరస్తాలో విడుదల చేశారు.కార్యక్రమంలో బీఎస్పీ మండల కన్వీనర్ గుడిసె రాంబాబు,మండల మహిళా కన్వీనర్ బండారి సుజాత,మండల సోషల్ మీడియా కన్వీనర్ గంధం అరుణ్, రామచందర్, ఎర్రం భరత్,గుడిసె వేణు, బదుగం కార్తీక్, జి.అరుణ్, గుడిసె ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ,వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవ తెలంగాణ -వనపర్తి

ఐకేపీ వీవోఏ లను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏఉద్యోగుల సంఘం (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో వనపర్తి మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. వనపర్తి మండలం ఐకెపి వివో ఏ ఉద్యోగులు ఆకులు తింటూ సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు అనుబంధం) మండల కమిటీ కార్యదర్శి కవిత, మండలం నాయకులు దేవెందర్,అమృత రాజు,లలిత, బాలీశిరమ, శివలీల, రాధ, సాలమ్మ, దేవమ్మ,శివ,అల్లెన్న కర్ణాకర్, భరత్, పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ఐకెపి కార్యాలయం ముందర గత 12 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె శనివారం 13వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు వీఐవోలు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..తమ సమస్యలను ప్రభుత్వ ద్రుష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుటకు కృషి చేయాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలో ప్రధాన రహదారులలో బిక్షటన చేసి నిరసన తెలియజేశారు .ఇటి కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ,ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి ,కోశాధికారి పల్లవి , మాధవి, ధనుంజయ గౌడ్,భార్గవ్ శ్రీలత ,రవి





,రమేష్,పద్మ, ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మదనపురం కేంద్రంలో వీవోఏలు బిక్షటన చేపట్టారు. వీవో ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గత 13 రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టారు శనివారం అందరు వీఓఏలు షాప్ టు షాప్ తిరుగుతూ బిక్షటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, వీవోఏల సంఘం అధ్యక్షులు నర్సింహ, అలివేలు, ఉపాధ్యక్షురాలు మన్యం, కార్యదర్శి స్వప్న, సహాయ కార్యదర్శి రజిత, కోశాధికారి జమ్మన్న, పద్మ, అరుణ, రాజేశ్వరి, నారాయణ, రాజశేఖర్, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

30న నిరుద్యోగ గర్జన



ఆత్మకూరు : నిరుద్యోగ గర్జనకు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ. ఈనెల 30న మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న నిరుద్యోగ ర్యాలీకి అందరూ కలిసి తరలిరావాలని పేర్కొన్నారు. ర్యాలీ మహబూబ్ న లో సాయంత్రం నాలుగు గంటలకు మెట్టుగడ్డ నుండి ప్రారంభమై గడియారం చౌరస్తా ఏర్పాటు చేసే సభ ఉంటుందన్నారు. ఈ సభకు నిరుద్యోగు యువత తరలిరావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యమ సమయంలో కేసీఆర్ తీసుకువచ్చిన సెంటిమెంట్ నీళ్లు, నిధులు, నియామకం, అనే నినాదంతో అధికారంలోకి వచ్చి ఈరోజు నిరు ద్యోగులతో ఆటలాడుకుంటున్నాడని పేర్కొన్నాడు. ఉద్యమ సమయంలో1200 మంది విద్యార్థులు త్యాగ ఫలితంగా సోనియాగాంధీ రాష్ట్ర ఇవ్వడం జరిగిందని, ఏదైతే టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని ,వారిలో చాలామంది వయసు దాటిపోయి ఉద్యోగాలు దొరకక జీవిత పై విరక్తి చెంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు .అదేవిధంగా విషయంపై అసెంబ్లీలో డిఎస్సీ టిఎస్పిఎస్ గురించి ప్రస్తావించలేదని, అలాగే ఏ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలకు వెళ్లిన పది కుర్చీలలుఖాళీగా రెండు కుర్చీలలో విధులు ఉన్నవారు ప్రభుత్వ సేవకులు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒక పాఠశాలలో ఐదువందల మంది విద్యార్థులు ఉంటే వారికి పదిమంది టీచర్లు పాటలు బోధిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగుల మోసం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని ఆయన విమర్శించారు.కావున నిరుద్యోగ యువత ఈ నిరుద్యోగరానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అయూబు ఖాన్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు , మండల అధ్యక్షులు పరమేష్, మాజీ జెడ్పిటిసి బాలకిస్తాన్న, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, గంగ, మహమూద్, దోమ శ్రీనివాస్ రెడ్డి , ప్రహ్లాద్,వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మేడే గోడపత్రిక ఆవిష్కరణ

నవ తెలంగాణ- ఆత్మకూరు



అమర చింత మండల కేంద్రంలో 138వ మేడే గోడ పత్రికను సీపీఐ ఎంఎల్‌ప్రజాపంథా డివిజన్ నాయకులు సిరాజు మండల కార్యదర్శి కే రాజన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 138వ మేడే వర్ధిల్లాలి, కార్మికులకు కనీస వేతనాలు పెంపుదల, సామాజిక భద్రతపై పనిగంటల తగ్గింపు పై పోరాడాలని పిలుపునిచ్చారు. 1886లో చికాగాలో పోరాటం ఎనిమిది గంటల పని గంటలు సాధించారు ,కానీ నేటి 10 గంటలను 12 గంటలకు పెంచడం హాస్యాస్పదం గా పేర్కొన్నారు. కేంద్రం మోడీ ప్రభుత్వం 12 గంటల కార్మిక వర్గాన్ని పని చేయించడం అంటే కార్మికులతో వెట్టి చాకరి చేయించడమే అని అన్నారు..మే 1న జరిగే 138వ మే డే కార్మిక దినం సందర్భంగా రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు కురుమన్నా, ఏ.సామేలు ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జిలని ,భీమన్న, బీడికార్మిక నాయకులు, ప్రేమ రత్నం, సీనియర్ నాయకులు రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వీపనగండ్ల



కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా వివరించి కేంద్ర దర్యాప్తు సంస్థలతో పాలకులపై దాడులు చేపిస్తుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆ గ్రామాల ప్రజలకు 61 మందికి షాదీ ముబారక్ .కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓరువలేక తెలంగాణలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఏ రాష్ట్రంలో అమలు చేయాలని సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసే చూపుతున్నారని పేర్కొన్నారు వచ్చే వారంలో అర్హులైన వారికి ఇండ్లు. దళిత బంధు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వరి కొనుగోలు కేంద్రం దగ్గరకు వెళ్లి ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు అధైర్య చెందవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్ ,ఎంపీపీ కమలేశ్వరరావు మండల రైతు బంధు అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ ,తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ ,వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ,సర్పంచులు విజయకుమార్ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ పాండు నాయక్ , ఎంపీడీవో కథలప్ప బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు

ఆదివారం 30 ఏప్రిల్ 2023

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవ తెలంగాణ -వెల్దండ

తెలంగాణ ప్రాంత రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ ఉడుతల భాస్కర్ రావు అన్నారు. శనివారం మండల సింగిల్ విండో కార్యాలయం వరి కొనుగోలు కేంద్రాన్ని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు విజయ్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం వివిధ రకాల పథకాలతో ముందుకు వెళుతుందన్నారు. ప్రధానంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించే దిశగా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తుందన్నారు. రైతుల కోసం రైతుబంధు ఇవ్వడంతో పాటు, సకాలంలో ఎరువులు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్, జంగయ్య యాదవ్, శ్రీదర్ రెడ్డి, గండయ్య, బాలరాజ్, మాజీ చైర్మన్, మెహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, విజేందర్‌రెడ్డి, తిరుమల్‌రావు, ఏవో మంజుల, ఏఈవో అనిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

సీపీఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాలు నిలిపే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నా యని వైద్యాధికారి శివకుమార్ అన్నారు. శనివారం. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో సీపీఆర్‌పై వైద్యం సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. సీపీఆర్ పక్రియను క్లుప్తంగా వివరించారు. అప్పటివరకు సంతోషంగా ఉండి ఒక్కసారిగా చాతి నొప్పితో కుప్ప కూలిపోవడం ఇటీవల ఎక్కువ సంఖ్యలో చూస్తున్నామని, ఎవరైనా పడిపోతే వెంటనే కింద కానీ బల్లపై కానీ పల్లకిల్ల పడుకోబెట్టి రెండు చేతులతో ఛాతిపై బలంగా నొక్కాలని తెలిపారు. ఈ ప్రక్రియ 30 నుంచి 40 సార్లు ఛాతిపై బలంగా నొక్కి నప్పుడు గుండె తిరిగి కొట్టుకోవడం ప్రారంభమ వుతుంన్నారు. దీనినే సీపీఆర్ విధానం అని అంటారన్నారు. గుండె కొట్టుకో వడం ప్రారంభం కాగానే సమీ పంలోని దవాఖానాకు తరలించి వైద్యసేవలు అందిస్తే వారి ప్రాణాలు కాపాడుకొచ్చన్నారు. అనంతరం వైద్యసిబ్బంది ఐసీడీఎస్ సిబ్బందికి మెడిసిన్ కిట్లను అందించారు. ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో కరుణశ్రీ, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ బాలమణి, వైద్యాధికారి మాధురి, సూపర్వైజర్‌గౌస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ- కందనూలు

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చే యాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం లేబర్ కార్యాలయం ముట్టడికి హమాలీలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. 50 సంవత్సరాలు వయస్సు పైబడిన హమాలీలందరికీ నెలకు ఆరువేలు పె న్షన్ ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు కనీస వేతనం రెండు జతల యూనిఫాం ఇవ్వాలన్నారు. హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వెంకటస్వామి, మో హన్, నరేష్, ధర్మ, తిరుపతి, మల్లేష్, రాధాకృష్ణ, వెంకటస్వామి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన భూనిర్వాసితులు

నవ తెలంగాణ- వెల్దండ

మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం డి-82లో భాగంగా భూములు నష్టపోయిన రైతులు శనివారం ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సరైన న్యాయం చేస్తానని ఎమ్మెల్సీ అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని రైతులకు అన్యాయం జరగనివ్వనని హామీ ఇచ్చారు. రైతులకు నష్టపరిహారం తొందరగా అందేవిధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బొక్కల శ్రీనివాస్, కునవూరి ఆల్వాల్, పుట్ట యాదయ్య కాశ్ల దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, కుడుముల వెంకట్‌రెడ్డి, కాశ్ల శ్రీను, సత్యానారాయణ, బలస్వామి, నమ్ము చిన్న వెంకయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

హెచ్ రమేష్ బాబుకు 'సినీ వ్యాస' పురస్కారం

కందనూలు: భారతీయ సినిమా 110 సంవత్సరాల వేడుక (1913-2023)ను పుర స్కరించుకుని హైదరాబాదులోనీ యువ కళావాహిని సంస్థ ప్రముఖ సినీ చరిత్రకారులకు అందజేసే 'సినీ వ్యాస' పురస్కారానికి నాగర్ కర్నూల్ నుంచి ప్రముఖ సినీ చరిత్రకారుడు రచయిత హెచ్. రమేష్‌బాబు ఎంపికయ్యారు. రాష్ట్రం నుంచి 8మంది ఈ పురస్కారానికి ఎంపిక కాగా జిల్లా నుంచి హెచ్. రమేష్ బాబు ఎంపికయ్యారు. గడచిన 30 సంవత్సరాలుగా తెలుగు సినిమా చరిత్రకు సంబంధించి 15 పుస్తకాలు రాసిన రమేష్‌బాబు తెలంగాణ సినిమా చరిత్ర పరిశోధన చేసి కొత్త అంశాలను గ్రంథస్తం చేశారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, యువ కళావాహిని ఆధ్వర్యంలో మే 3న హైదరాబాదులోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ. రమణలచేత ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.

నూతన కమిటీ ఎన్నుకోవాలి

అచ్చంపేట : అచ్చంపేట నియోజకవర్గం డివిజన్ అంబేద్కర్ సంఘంలో గత మూడు దశాబ్దాలుగా, 33 ఏళ్లుగా ముగ్గురు వ్యక్తులు మాత్రమే అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కార్యదర్శులుగా చలామణి అవుతున్నారు. అంబేద్కర్ మాల, మా దిగలకు చెందిన వ్యక్తి కాడు. అంబేద్కర్ అందరివాడు అచ్చంపేట అంబేద్కర్ సంఘంబాధ్యతలు ఇతర బీసీ సంఘాలకు ఇవ్వాలని, అన్ని వర్గాలను కలుపు కొని డివిజన్ అంబేద్కర్ నూతన కమిటీని ఎన్నుకోవాలని అఖిలభారత అంబే ద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలకర బాలీశ్వరయ్య శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

వంగూరు: మండల పరిధిలోని సాకలి గుడిసెలు గ్రామానికి చెందిన చిలుకేశ్వరం బొజ్జమ్మ శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు గురై మృతిచెందిన మహిళ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేశారు. మహిళా రైతు కుటుంబాన్ని సీపీఎం నాయకులు పరామర్శించి మృతురాలికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పిడుగుపాటు గురైన మహిళా రైతు కుటుంబానికి20 లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేసియో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం మండల కార్యదర్శిబి బాలస్వామి, శివరాములు జంగయ్య తదితరులుఉన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి సన్మానం

కందనూలు: నాగర్‌కర్నూల్ కు విచ్చేసిన జస్టిస్ హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవిని టి హన్మంత్‌రెడ్డి, మెంబర్ ఆఫ్ బార్‌కౌన్సిల్ తెలంగాణ హైకోర్టుని జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్ర సత్యం, కార్యవర్గసభ్యులు వారిని కలిసి సన్మానించారు.

మేడే ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కో-శాధికారి జి అశోక్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మేడేలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కో-శాధికారి జి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మేడే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 137వ మేడే ప్రాధాన్యతతో కూడుకున్నదని గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్మికులపై దమనకాండ కొనసాగుతున్నదని కార్మికులు తమ హక్కుల్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 26 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోర్డులుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకునేందుకు భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమిస్తామని తెలియజేశారు. వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమ లత, వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు రాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు బాలరాజు, ఆటోయూనియన్ నాయకులు జంగయ్య పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగారెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు జంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు వీవోఏల దీక్షలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏలకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామాల్లో 20 ఏళ్ల నుంచి వీవోఎలుగా ఉంటూ మహిళలను చైతన్యవంతం చేస్తూ మహిళ గ్రూపులు చేసి పొదుపు చేయించి సకాలంలో వారిస్వయం అభివృద్ధికి రుణాలు ఇప్పించి కృషి చేసిన టువంటి వీవోఏల సమస్యలు వర్ణనాతీతం అన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పని గంటలు పెంచి తక్కువ వేతనం ఇస్తున్న అన్నిటికి ఓర్చి పనిచేస్తు చాలీచాలని జీతాలతో కుటుంబాలు నెట్టు కొస్తున్నారన్నారు. వారి పిల్లల చదువులు ఎలా కొనసాగుతాయని కుటుంబాలు వీధిన పడి వారి పరిస్థితులు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. గత 13వ రోజుల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందని ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచే టని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తమ బ్రతుకులు మారు తాయని ఆశపడితే హీనంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీవోఏల సమస్యలు పరిష్కరించి సెర్పు ఉద్యోగాలుగా గుర్తి స్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీవో ఏలను సంఘటితం చేసి రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేవరకు నిరంత ర పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ పాల్గొన్నారు.

కందనూలు: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ, వీవోఏలు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆకులు తిని నిరసన చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు సుమతి మాట్లాడుతూ.. గత 13రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం అందులో భాగంగా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకుందని ఆమె ఆరోపించారు. వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని ఈ ప్రధాన డిమాండ్లతో సమ్మె చేస్తున్న ప్రభుత్వ ఏమాత్రం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమైన చర్య ఆమె అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ, చందన, జ్యోతి, అఖిల, తిరుపతమ్మ, సునీత, అశోక్‌రెడ్డి, రామస్వామి, రాము, ధర్మయ్య పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని బస్‌షెల్టర్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల వివో ఏలు వినూతనంగా బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ బిక్షాటనలో టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు బిక్షాన్ని వేసి ప్రారంభించారు. మండల వీవోఏలు బస్టాండ్‌లోని దుకాణాలను టీ స్టాల్‌ను బట్టల దుకాణాలను హోటల దగ్గరకు వెళ్లి బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గండు వెంకటయ్య, కార్యదర్శి సావిత్రమ్మ, జగన్మోహన్, మండల వీఎవోలు సాయి ప్రకాష్, గోపాల్, నవనీత, రజిత, సురేఖ, కురుమయ్య, రాజు, జగన్, కాశన్న, పార్వతమ్మ తిరుపతమ్మ, శివమ్మ, శివలీల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: గత 13రోజుల నుంచి వీవోల సమస్యలపై పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంలో విడ్డూరంగా ఉందన్నారు.



తెలకపల్లిలో..



కందనూలులో..

ఈ సందర్భంగా వీవోఏల అధ్యక్షుడు మీసాల జంగయ్య మాట్లాడుతూ.. శనివారం వీవోఏలు అందరు కలిసి ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వీవోలను గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు తగ్గకుండా, అర్హులైన వారికి సీసీలుగా గుర్తించి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి లక్ష్మమ్మ రవికిరణ్ బాలస్వామి భాస్కర్ సైదులు చిన్నమ్మ రాధ విజయ సువర్ణ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో గత 13రోజులుగా తమ హక్కుల సాధనకై పోరాటం చేస్తున్న తెలంగాణ వీవోఏల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో శనివారం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు పాల్గొని సంఘీభావం తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి కనీస వేతనం పెంచాలని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాముయాదవ్, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాదర్‌పాషా, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి యూనుస్, కొల్లాపూర్ అసెంబ్లీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు గులాం రసూల్, గోపాల్, కురుమయ్య, వెంకటస్వామి, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి జంగారెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి

జిల్లాలో వరకు కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెసరకాయల జంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ.. జిల్లాలో అకాలవర్షాల వలన కల్లాలలో ఉన్నటువంటి వరి ధాన్యం తడిసిపోయిందని తడిసిన ప్రతి గింజల సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు. జిల్లాలో పీఎసీఎస్ మెప్మా ఐకేపీ, సివిల్ సప్లై శాఖల ద్వారా ఎక్కువ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో పోడు పట్టాలకై దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సి బాల్రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపాలలక్ష్మణ్, కార్యదర్శివర్గ సభ్యులు నాగరాజుగౌడ్, పి శివశంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ మాలిక్, బాలరాజు, లక్ష్మయ్యస్వామి, శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గురుకులాల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ -కందనూలు

మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పర్యవేక్షణలో ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశ పరీక్షను ఈ నెల 30న నిర్వహించు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో గోవిందరాజులు అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ డీఈవో కార్యాలయంలో పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 11పరీక్ష కేంద్రాలు కల్వకుర్తిలో 1పరీక్షా కేంద్రాల్లో 2884 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఫోన్లకు అనుమతి లేదని అతిక్రమించిన వారిపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్‌లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగు తుందన్నారు. విద్యార్థులు ఉదయం 9గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ఉయ్యాలవాడ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు ఉన్నారు.



పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలి

పెద్దకొత్తపల్లి: పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి అని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు న్యాయమైనదని వారి డిమాండ్లు కూడా న్యాయమైనవని ప్రభుత్వం వారి డిమాండ్‌ను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ వారి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాదర్ పాషా, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి యూనుస్, కొల్లాపూర్ అసెంబ్లీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్, కోడేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్, పంచాయతీ కార్యదర్శుల సంగం గౌరవాధ్యక్షులు బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ రవి, శిరీష, ప్రసన్న, కరుణ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న జేపీఎస్, ఓపీఎస్ పంచాయతీ కార్యద ర్శులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీపీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె శనివారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. పంచా యతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని జేపీఎస్-వోపీఎస్ సంబంధం లేకుం డా "వన్ నోటిఫికేషన్ వన్ రెగ్యూలరైజేషన్"లో భాగంగా పంచాయతీ కార్యద ర్శులను రెగ్యూలర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌గా గుర్తించి సర్వీసుప్రొటీషన్‌గా పరిగణించి వారిని రెగ్యూలర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమాకలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్దండ: జూనియర్ పంచాయతీ, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని చేపట్టిన సమ్మె 2వ రోజుకు చేరుకుంది.శనివారం సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం కార్యదర్శుల డిమాండ్ లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మినోనిపల్లి సర్పంచ్ రామ చంద్రారెడ్డి, లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్ ఎండీ అలీ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



తెల్కపల్లిలో..

వైద్య సేవలలో నిర్లక్ష్యం చేయొద్దు

- ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు పెంచాలి
- జిల్లా వైద్యఆరోగ్యశాఖధికారి డాక్టర్ సుధాకర్ లాల్



నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవైద్య సేవల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని సాధారణ ప్రసవాలు పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవలపై రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు పెంచాలని, గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషియన్ కిట్లను సకాలంలో అందించాలని, గర్భిణులలో రక్తహీనత లేకుండా చూడాలని, బర్త్ ప్లాన్ పక్కాగా అమలు చేయలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్యవైద్య సేవల నాణ్యతలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన, సమయ పాలన పాటించకున్న శాఖా పరమైన చర్యలు తప్పవని వైద్య సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, పర్యవేక్షణ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు ఉచిత వైద్యశిబిరం

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1న కార్మిక దినోత్సవాన్ని ప్రభుత్వం రెండురోజు లపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల్లో కార్మిక ఆత్మీయ సంబరాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో జిల్లా లో రిజిష్టర్ చేసుకున్న నిర్మాణ రంగ కార్మికులకు మూడురోజులపాటు 50రకాల వైద్య పరీ క్షలు, వైద్య చికిత్సలు అందించనున్నారు. మే 1న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాల బాలుర గ్రౌండ్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తారు. మే 2న తుడుకుర్తిలో 3న బిజినేపల్లి మం డలం శాయిన్‌పల్లిలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా తన పేరు రిజిష్టర్ చేసుకొని లేబర్ కార్డు పొంది యున్న వారు ఈ ఉచి తవైద్య పరీక్షలకు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

వరికొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- తాడూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడూరు పరిధిలోని తుమ్మల సుగుర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రైతుబంధు మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్‌రాజు, వ్యవసాయ విస్తరణఅధికారి కార్తీక్, ఇన్‌చార్జి ఎండీ సమీర్, మోహన్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, నిరంజన్ బంక రామ్‌రెడ్డి, మల్లేష్, శ్రీను పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ- బిజినేపల్లి

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ సేవాసమితి ప్రత్యేక శిబిరంలో రావేప్ విద్యార్థులు శనివారం మండలంలోని ప్రశాంతి నిలయం వృద్ధాశ్రమాన్ని సందర్శిం చి అక్కడ నివసిస్తున్న వృద్ధులతో సంభాషణలు చేసి వారి బాగోగులు అడిగి తెలుసు కున్నా రు. అలాగే వృద్ధులకు అవసరమైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ అరుణ పాల్గొన్నారు.

నిరుద్యోగ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

నేడు పాలమూరులో చేపట్టే నిరుద్యోగ ర్యాలీ సదస్సును జయప్రదం చేయాలని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం టీపీజీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అంటూ ఆనాడు నిరుద్యోగులను, యువకులను అలాగే ఉద్యోగులను, ప్రైవేటు ఉద్యోగులను, ప్రజలను రెచ్చగొట్టి బలిదానాలను గురైనా నిరుద్యోగులు, యువకులు, ఉద్యోగులు ప్రాణ త్యాగం చేశారని, నేడు ఒక ఉద్యోగం ఇవ్వలేదని, తెలంగాణ నిరుద్యోగ, యువకుల, ఉద్యోగులు బలిదానాలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే నేడు సీఎం కేసీఆర్ తన కుటుంబ పాలనకు మంత్రి పదవులు, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అందుకోసమే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదివారం పాలమూరుకు వస్తున్నారని ఈ ర్యాలీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ నిరుద్యోగ రాలికి సదస్సుకు యువకులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అచ్చంపేట : తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల నోటిఫికేషన్ లేకపోవడంతో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుందని నిరుద్యోగ భృతి ఇస్తానని అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల నిరసన ర్యాలీ నిర్వహిస్తుందని ఈ ర్యాలీకి నల్లమల్ల ప్రాంతంలోని ప్రతి పల్లె నుంచి నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘాల డైరీ ఆవిష్కరణను శనివారం స్థానిక ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత కష్టపడి పనిచేసి తల్లిదం డ్రులకు కుటుంబానికి అండగా నిలిచి సత్ప్రవర్తనతో బాధ్యతా యుతమైన పౌ రులుగా సమాజానికి నిలవాలన్నారు. అనంతరం తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎస్సైని శాల్వాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మూర్తి, సాజిద్, పరశురాములు, తిరుపతయ్యయాదవ్, మండల అధ్యక్షుడు శాంతయ్య, ఉపాధ్యక్షుడు రిజ్వాన్, మల్లేష్, కూనా నిరంజన్ పాల్గొన్నారు

ఆల్ ఇండియాలో 424వ ర్యాంక్ సాధించిన గిరిజన యువకుడు

నవతెలంగాణ -అచ్చంపేట

జెఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో పదర మండలం జ్యోతి నాయక్ తాండ కు చెందిన గోపాల్ నాయక్ గిరిజన యువకుడు ఆల్ ఇండియాలో 424వ ర్యాంక్ సాధించా రు. వారి తల్లదండ్రులు హైద్రాబాద్‌లో రోజు వారి కూలీ చేసుకునే నీరుపేద కుటుంబం. గోపాల్‌నాయక్ విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్నాడు. ఆల్ ఇడి యాలో 424 ర్యాంకు సాధించినందుకు సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, తల్లిదం డ్రులు, గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. అభినందించారు.

ఎల్‌వోసీ అందజేత



ధరూరు: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల పరిధిలోని కొండపల్లి గ్రామానికి చెందిన మాస్టర్ టీ. కృష్ణకు మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2లక్షల ఎల్‌వోసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కౌన్సిలర్స్ మురళి, కృష్ణ, ఎంపీటీసీ ఆనంద్‌గౌడ, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి, నరసింహారెడ్డి, భాను ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి: వైద్యాధికారి

నర్వ: ప్రస్తుత పరిస్థితుల్లో గుండె పోటు వచ్చి ఎంతోమంది ఎక్కడికక్కడే ప్రాణాలను వదులుతున్నారు. ఈ సమయంలో సీపీఆర్ చేసి కొంతవరకు ప్రాణాన్ని కాపాడవచ్చని వైద్యాధికారి కేశవ్ సూచించారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాల్లో వైద్యారోగ్యశాఖ సిబ్బంది సీపీఆర్‌పై రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ఎడ్యుకేషన్, ఉపాధి శాఖల అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కేశవ్ మాట్లాడుతూ.. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడంతో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. సీపీఆర్ చేసే విధానంపై వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ప్రత్యక్షంగా నమూనా మనిషికి అధికారులచే సీపీఆర్ చేయించి చూపించారు. ఎంపీడీవో రమేష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కాళ్లప్ప, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేందర్, అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, ఎస్సై విక్రం, ఏఎస్ఐ రాజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి రూ 2.50 లక్షల విరాళం



నవ తెలంగాణ -నర్వ

మండల పరిధిలోని పెద్ద కడుమూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న జములమ్మ దేవాలయ నిర్మాణానికి కేంద్రానికి చెందిన దండు అయ్యప్ప బీఆర్ఎస్ మండల నాయకులు రూ. 2 లక్ష 50వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరు ప్రాఖ్యాతలు పొందిన జములమ్మా ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. శనివారం అయ్యప్ప నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 2 లక్షల 50 వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్యగౌడ్, పెద్దకడుమూర్ గ్రామపెద్దలు శ్యాంసుందర్‌రెడ్డి, తెల్గు పెద్దన్న, గోవు చెంద్రన్న, ముమ్మలి రాములు, మొరిగెని శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సదస్సును జయప్రదం చేయండి

నవ తెలంగాణ -మరికల్

నేడు పాలమూరులో చేపట్టే నిరుద్యోగ ర్యాలీ సదస్సును జయప్రదం చేయాలని మండల నాయకులు బి వీరన్న తెలిపారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల నిరసన ర్యాలీ నిర్వహిస్తుందని ఈ ర్యాలీకి ప్రతి పల్లె నుంచి నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మండల యూత్ అధ్యక్షుడు అంజల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జె మల్లయ్య, జి గోవర్ధన్, హరీష్‌కుమార్, గొల్లరాజు, సత్యన, చెన్నయ్య.పోలేముని రామకృష్ణ, మొగులయ్య, పి రఘు, జంగిడి.అంజనేయులు, మైబు పాల్గొన్నారు.

మే డే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కృష్ణ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలిపివేతకై పోరాటం కొనసాగించాలని ఐఎటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ భుటో అన్నారు. శనివారం మండల కేంద్రంలో మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని వెట్టిచాకిరి చేయించి వదిలివేస్తున్నాయని ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్మిక వర్గానికి నేడు అందుతున్న వేతనాలలో జీవనం గడపడం కష్టంగా మారిద్దని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేత నాలు పెరగడం లేదని కనీస వేతనాలు, సామాజిక భద్రకల్పించాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షు లు తాయప్ప, అంజప్ప, జిందప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బాబు, రమేష్, నాయకులు జిందాప్ప, ఆశప్ప, మారెప్ప పాల్గొన్నారు.

మేడే ను జయప్రదం చేయండి



నవతెలంగాణ - ధన్వాడ

మేడేలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కో-శాధికారి పి రామంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మేడే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 137వ మేడే ప్రాధాన్యతతో కూడు కున్నదని గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్మికులపై దమనకాండ కొనసాగు తున్నదని కార్మికులు తమ హక్కుల్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకునేందుకు భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యు నియన్. కమిటీ అధ్యక్షుడు ఇసక్ అలీ, కమిటీ సభ్యులు నర్సింహ, శివకుమార్, చింటు పాల్గొన్నారు.

వరి, వేరుశనగ పంటల పరిశీలన

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలం పరిధిలో బుధవారం తెల్లవారుజామున 29.2 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. శనివారం పెంట్లవెల్లి, గోపాలపూర్, జటప్రోలు గ్రామాల్లో వరి, వేరు శనగ పంటలను మండల వ్యవసాయ అధికారి నాగరాజుతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జటప్రోల్లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. రానున్న మూ డు రోజులు వర్ష సూచన ఉండడం వలన రైతులు వరికోతలను ఆపుకోవాలని, ఎవరు కూడా వారిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకూడదని సూచించారు. ఆయనతోపాటు రైతులు తదితరులు ఉన్నారు.

నియామక పత్రం అందజేత

అలంపూర్: నియోజకవర్గంలోని ఏడు మండలాలకు శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ దీపక్ ప్రజ్ఞ, నియోజకవర్గ అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జోగుల రవి ఆధ్వర్యంలో తాలుకాలను ఏడు మండలాలకు అధ్యక్షుల పేరును ప్రకటించి నియామక పత్రం అందజేశారు. వడ్డేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కృష్ణ కాంత్, అలంపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేష్, ఉండవల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రామ్ రెడ్డి, మానవపాడు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా శేఖర్ రెడ్డి, ఇటిక్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్, రాజోలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సంధ్యబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా జితేందర్, జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా పులేందర్ లను నియమించారు.

స్థలం కేటాయించాలని ధర్నా

నవతెలంగాణ- అలంపూర్

జెండాలను ఏర్పాటు చేసుకోవడానికి అలంపూర్ పట్టణంలో స్థలం కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో అలంపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కెవిపిఎస్, సిఐటియు, సిపిఎం జెండాలను తొలగించిన వారి పై చర్యలు తీసుకోవాలని, జెండాలు ఏర్పాటు చేసుకోవడానికి స్థలం కేటాయిం చేందుకుగాను మున్సిపాలిటీలో తీర్మానం చేయాలని, మే1న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు, సిపిఎం జెండాలని ఆవిష్కరించాల్సి ఉన్నదని తక్షణం జెండాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ నిత్యానందు కు వినతి పత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి అయ్యప్ప, గంగన్న, సీఐటీయూ నాయకులు ఏమెలమ్మ, శ్రీను, ఖలీల్ పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె

నవ తెలంగాణ- నర్వ

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మూడుసంవత్సరాలు ప్రొబేషనరీ కాలం పూర్తయి రెగ్యూలరైజేషన్‌పై ఎలాంటి ప్రకటన రానందున రాష్ట్రవ్యాప్త జేపీఎస్‌ల పిలుపు మేరకు ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మెను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలంలోని జేపీఎస్, ఓపీఎస్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహిస్తున్నారు. శనివారం రెండో రోజు నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్న వారిని వెంటనే రెగ్యూలరైజేషన్ చేయాలని, ఒపీఎస్ నియామక పద్ధతిని రద్దుచేసి వారిని జేపీఎస్‌గా కన్వర్ట్‌చేసి దాని ద్వారా వచ్చే వేతనాన్ని అందించాలని ప్రధాన డిమాండ్లతో సమ్మెలో కొన సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన జీవో వచ్చేవరకు తమ పోరాటం కొనసాగుతుందని మండల కమిటీ సభ్యులు అర్జున్, శరత్, రాజశేఖర్, శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి, అనిత, పుష్ప, తిరుపతమ్మ, రాఘవేందర్, ఓంకార్, లోకేష్, స్రవంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె శనివారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిరవధిక సమ్మెలో పంచాయతీ కార్యదర్శులు కూర్చొని వివిధ డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తిచేసిన పోస్టర్ చేతుల్లో పట్టుకొని పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పంచాయతీ కార్యదర్శులు రెగ్యూలర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సహాయకులు మంజుల, వరలక్ష్మి కవిత, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



నర్వలో..

ధరూర్: మండలంలోని వీవోలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు కనీస వేతనం రూ. 26వేలు ఇచ్చి, సెర్ప్ నుంచి ఐడీకార్డులు, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వీవోఏ అధ్యక్షుడు తిమ్మప్ప, వెంకట్రామయ్య, సౌమ్య, కళావతమ్మ, శ్రీను, సుధాకర్, అలివేలు, రేణుక, బీసమ్మ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో..



ఉండవెల్లిలో..

కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -గట్టు

మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి రాష్ట్ర వినియోగదారుల చైర్మన్ గట్టు తిమ్మప్పకి ఎంపీపీ, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల చెందిన 214మంది లబ్దిదారులకు రూ. 2,14,24,824 రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యంతో గట్టు మండలంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ సంక్షేమ పథకం ప్రవేశపెట్టి ఆసరా పింఛన్, వికలాంగులకు పింఛన్, రైతులకోసం రైతుబంధు, రైతుబీమా 24గంటల కరెంటు, కేసీఆర్ కిట్టు, న్యూట్రిషన్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, ప్రతి ఇంటికీ మంచినీరు సీఎం కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసుశ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, మండల అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి, నాయకులు, గద్వాల తిమ్మప్ప, బజారి రాము,అలీ, జగదీశ్వర్ రెడ్డి, సురేష్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాక్టరిని వెంటనే రద్దు చేయాలి

- కేఎంఎన్పీఎస్ ఆల్ ఇండియా కన్వీనర్ బండారు లక్ష్మయ్య

నవతెలంగాణ- కృష్ణ

పర్యావరణాన్ని నాశనం చేసే దేవ్ సృష్టి బయోఫ్యూల్ ఫ్యాక్టరీనీ వెంటనే రద్దు చేయాలని కేఎంఎన్పీఎస్ ఆల్ ఇండియా కన్వీనర్ బండారు లక్ష్మయ్య డిమా ండ్ చేవారు. శనివారం మండల పరిధిలోని హిందూపూర్ గ్రామ శివారులో నెలకొల్పుతున్న ఇథనాల్ కెమికల్ కంపెనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో నెలకొల్పుతున్న ఇథనాల్ కంపెనితో పర్యావరణానికి తీవ్రముప్పు ఏర్పడుతుందని, కంపెనీ వదిలే వ్యర్థపదార్థాలు కృష్ణానదిలో కలిసి తాగునీరు కలుషితమవుతాయన్నారు. వ్యవ సాయం దెబ్బ తిని భూగర్భ జలాలు కలుషితమైతాయని దీని ద్వారా మనుషులు జంతు జీవజలం ప్రాణులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందన్నారు. పర్యావ రణానికి కృష్ణా నదికి తీవ్ర హాని తలబెట్టే ఈ దేవ్ సృష్టి బయో ఫ్యుల్స్ ఇథనాల్ కంపెనీని, అక్రమంగా చట్ట వ్యతిరేకంగా నిర్మిస్తున్న థర్మల్ పవర్ ప్లాంట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ ప్రాంత ప్రజల భా గస్వామ్యంతో పెద్ద ఎత్తున పోరాడు తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెఎన్పీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే విజయ్‌కుమార్, మోతిలాల్, కేఎన్‌పీఎస్ జిల్లా కన్వీనర్ ఎస్ లక్ష్మయ్య నాయకులు మురళి, చిత్తనూర్ యువక రైతు మండల సభ్యులు చింతలయ్య, నర్సింహులు, రఫీ ఏక్లాస్పూర్ యువక రైతు మండలి సభ్యులు రామచంద్రయ్య, చిన్న నరసిం హులు, చాంద్‌పాషా, వెంకట్ రా ములు, బండారి సతీష్ పాల్గొన్నారు.



పౌర హక్కులపై అవగాహన



నవ తెలంగాణ -ఊట్కూర్

పౌర హక్కుల దినోత్సవం భాగంగా మండల పరిధిలోని మల్లేపల్లిలో పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులు గ్రామంలో సందర్శించి అనంతరం అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కొన్ని సంవత్సరాల క్రితం కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాల్లో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్‌శాఖ గ్రామాల్లో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం విశిష్టత , వినియోగించే విధానాల గురించి అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ధన్వాడ

మండలంలోని భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీ కోయ హర్ష కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మే 1న జిల్లా కేంద్రంలోని మోడ్రెన్ హైస్కూల్‌లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కార్డు పొందిన ప్రతి కార్మికుడు లేదా కార్మికురాలు 50రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేసుకోవచ్చు అయన అన్నారు. ఉట్కూర్ మండల కేంద్రం లోని 3న కోటకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠాలలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ ఉన్నత పాటశాలలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్ మరియు సిఎస్సి ఆరోగ్య సంరక్షణ శిబిరం జిల్లా కోఆర్డినేటర్ సోయా తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

గట్టు: మండలంలోని 13వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వీవోఏలు ఆకులు తింటూ నిరసన తెలిపారు. సంఘాలకు ప్రభుత్వ పథకాలు వివరించి వారికి అన్ని వేళల తమ సహాయ సహకారాలు అందించడంలో ముందుండే వీవోఏల కు కనీస రూ. 26 ఇవ్వకుండా కేవలం రూ. 3900 ఇవ్వడం చాలా విచారక మన్నారు. ఈ సమస్య తీరే వరకు సమ్మె చేస్తామన్నారు. తమ నా య్యమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాటం కొనసా గిస్తామని జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సురేష్, తాయ ప్ప, వీరేష్‌గౌడ్, నాగరాజు, భాస్కర్, మునేశ్వరి, వెంకటేష్, వీరేష్, వీరన్న, రవి చంద్ర, తాయప్ప, విజయేంద్ర, ఆంజనేయులు, వీరన్న, భాస్కర్, తిరుమలేష్ పాల్గొన్నారు.

మరికల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు నిరసనచేశారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, హరికృష్ణ, సాయి, మోహన్ రెడ్డి, జ్యోతి, సౌందర్య, ఆకాష్, వరలక్ష్మి, రజిత, గంగాధర్, నిరవధిక సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు.



మరికల్‌లో..

ధరూర్ : గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి రెండో రోజుకు చేరుకుంది. శనివారం జిల్లా కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు కళ్లకుగంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్లతో పాటు సంబంధిత అధికారులకు సమ్మె నోటీస్‌సైతం అందజేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపడుతున్నారు.

సరిహద్దు చెక్ పోస్టుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- కృష్ణ

తెలంగాణ సరిహద్దు చెక్పోస్టులో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం మండలంలోని కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు గుడెబల్లూర్ చెక్‌పోస్టును పరిశీలించి మాట్లాడారు.. కర్ణాటక రాష్ట్రంలో వచ్చేనెల 10న జరిగే సాధారణ ఎలక్షన్ సందర్భంగా బార్డర్ చెక్పోస్టులో పోలీసులు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని సరిహద్దుల్లో వచ్చి పోయే ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలని వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు నంబర్లను నమోదు చేసుకో వాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా అక్రమంగా డబ్బు, మద్యం, విలువైన వస్తువులు రవాణా జరగకుండా చూడాలన్నారు. చెక్‌పోస్ట్ వద్ద 24గం టలు అప్రమత్తంగా ఉంటూ వానాలను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహిం చాలని, అలాగే కర్ణాటక రాష్ట్రం నుంచి వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రంలోకి రా కుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐసీతయ్య, ఎస్సై విజయ భాస్కర్, నరేందర్, సురేష్, పోలీస్ సిబ్బంది ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

భరోసా సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-అలంపూర్

అసమానతలు, అణిచివేతల దొరల గడీలపాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయుటకై మే 7న నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు దేవరపోగు నాగరాజు కోరారు. సభకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి కనకం బాబు, ఉపాధ్యక్షుడు యామని సుంకన్న మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో పేద వర్గాలకు చెందిన ప్రజల బతుకులు మారలేదని, తెలంగాణలో ఉన్న ప్రజలందరికీ ఉచిత విద్య, నాణ్యమైన వైద్యం, ప్రతి ఒక్కరూ ఆర్థిక అభి వృద్ధి చెందాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలని, సభను విజయవంతం చేసేందుకుగాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహ న్ కుమారి మాయావతి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు లోకేష్ రెడ్డి, రాజు, ప్రకాశం, జయ్యన్న, చిన్న నరసింహా, శాలు, తిమ్మన్న, ఆనంద్, రాఘవేంద్ర, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ- ధరూర్



జిల్లాలో మే డే సెలబ్రేషన్స్ నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం కలె క్టర్ ఛాంబర్‌లో కార్మిక శాఖ, ట్రాన్స్పోర్ట్, వ్యవసాయం, సివిల్‌సప్లై, చేనేత శాఖ అధికారులతో సమావేశము య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మేడే సందర్భంగా ప్రతి శాఖ నుంచి వంద మందిని సమీకరించి ఆయా శాఖల తరపున ఉన్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. భవ న నిర్మాణకార్మికులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, ఏ ఏ శాఖలలో ఏ పథ కాలు అమలులో ఉన్నాయో వాటిపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ఉన్న సంక్షేమ పథకాలపై వివరించి ఐడెంటిటీ కార్డ్స్ పంపిణీ చేయుటకు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మే 2న కార్మికభవన నిర్మాణం కోసం ఫౌండేషన్‌స్టోన్ కార్యక్రమాన్ని చేసేందుకు ఇన్విటేషన్ తయారు చేయించాలని, కార్మిక శాఖ అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అధికారి మహేష్, ట్రాన్స్పోర్ట్ పురుషోత్తం రెడ్డి, సివిల్ సప్లై అధికారి రేవతి, సంగీత లక్ష్మి, డీఎల్‌పీవో వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందుతున్న అధికారికి సన్మానం



నర్వ: నారాయణపేట జిల్లా మండల విద్యాధికారిగా పని చేస్తున్న జీ లక్ష్మయ్య ఈ నెల 30న పదవీ విరమణ పొం దుతున్న సందర్భంగా ఆయ నను శనివారం మం డల వనరుల అభివృద్ధి కార్యాల య సిబ్బంది ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పాఠశాలలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్ సీఆర్పీలు నర్సింహులు, రోజా, సిబ్బంది రైజాబాను, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్ రావును సన్మానించిన జర్నలిస్టులు

వెల్దండ: తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రీ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావును జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. పేద కుటుంబంలో పుట్టి వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన జూపల్లి భాస్కర్ రావు పలువురికి ఆదర్శప్రాయమని జర్నలిస్టులు పేర్కొన్నారు. జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు నాగరాజుగౌడ్, కృష్ణయ్య యాదవ్, పురుషోత్తం రెడ్డి, రాజయ్య , కరుణాకర్ గౌడ్, మల్లేష్ శ్రీనివాసులు, శ్రీనివాస్, రామ కృష్ణ, మల్లేశ్, రవి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత

బిజినేపల్లి: విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సాయినిపల్లిలో శనివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోనాసి వెంకటయ్య అనే వ్యక్తికి చెందిన పాడి ఆవు తన వ్యవసాయ పొలంలో మేపుతుండగా శనివారం తెల్లవారు జామున గాలివానకు విద్యుత్ వైరు తెగి పడడంతో ఎవరూ గమనించకపోవడంతో మేత మేపుతున్న ఆవు వైరుకు తగిలి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు వాపోయాడు. దాదాపు 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. సంఘటనపై స్పందించిన విద్యుత్ ఏఈ మాన్య నాయక్ ప్రభుత్వపరంగా నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు